సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య, అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, పింకేశ్ కుమార్

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు 31 పోలింగ్ కేంద్రాలు

- ఓటు హక్కు కోసం ఇప్పటి వరకు 4,727 మంది దరఖాస్తులు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య

జనగామ చౌరస్తా, జనవరి 23 : వరంగల్-ఖమ్మం-నల్గొండ జిల్లాల పట్టభద్రుల శాసన మండలి స్థానానికి త్వరలో జరిగే ఎన్నికల కోసం జిల్లాలో 31పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మీడియా పాయింట్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదుపై అదనపు కలెక్టర్లు రోహిత్‌సింగ్, పింకేశ్‌కుమార్‌తో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివలింగయ్య మాట్లాడుతూ వచ్చే నెల 6వ తేదీలోపు అర్హులైన పట్టభద్రులు ఫారం-18తో మూడు జిల్లాల్లో ఎక్కడైనా ఓటరుగా తమ పేరును నమోదు చేసుకోవచ్చని సూచించారు. గతంలో పట్టభద్రులుగా ఓటు హక్కు నమోదై ఉన్నవారు కూడా కొత్తగా మళ్లీ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రతి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంతోపాటు ఆన్‌లైన్ వెబ్‌సైట్ ఐడీ సీఈవోలో కూడా ఫారం-18 అందుబాటులో ఉంటుందని శివలింగయ్య తెలిపారు. ఆఫ్‌లైన్‌లో అయితే మండల కేంద్రాల్లో ఉండే తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలన్నారు. 1 నవంబర్ 2020లోపు పట్టభద్రులైన వారు మాత్రమే ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. డిగ్రీ మార్కుల జాబితా, ప్రొవిజనల్ సర్టిఫికెట్లతో ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులైతే వారు విధులు నిర్వర్తించే సంబంధితశాఖ జిల్లా అధికారితో సర్టిఫికెట్‌ను పొంది దాని జిరాక్స్ ప్రతిని దరఖాస్తు ఫారానికి జతపర్చాలని పేర్కొన్నారు. పట్టభద్రులు, ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా తమ సర్టిఫికెట్లపై సెల్ఫ్ అటెస్టేషన్ సంతకం చేయడంతోపాటు వాటిపై గెజిటెడ్ అధికారితో సంతకం తీసుకొని దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి తుది ఓటరు జాబితాను 4ఏప్రిల్ 2024న ప్రకటిస్తామని కలెక్టర్ వివరించారు. ఇప్పటి వరకు జిల్లాలో 4,727 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 31పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, వీటిలో జనగామ పట్టణంలో 9పోలింగ్ కేంద్రాలు కేటాయించినట్లు పేర్కొన్నారు. తుది ఓటరు జాబితా ప్రకటించే సమయానికి జిల్లాలో పట్టభద్రుల ఓటర్ల సంఖ్య పెరిగితే పోలింగ్ కేంద్రాల సంఖ్య పెంచే అవకాశముందని శివలింగయ్య వెల్లడించారు. కలెక్టరేట్‌లో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయాలకు నేరుగా వెళ్లలేనివారు పోస్టు ద్వారా కూడా తమ దరఖాస్తును పంపించే అవకాశం ఉందన్నారు. ఒకేసారి బల్క్‌గా వచ్చే దరఖాస్తులను తీసుకోవడం ఎట్టి పరిస్థితుల్లో కుదరదని శివలింగయ్య స్పష్టం చేశారు.



హుండీ ఆదాయాన్ని వెల్లడిస్తున్న మల్లారెడ్డి, గ్రామ పెద్దలు

దుర్గామాత హుండీ ఆదాయం రూ.70 వేలు

బచ్చన్నపేట, జనవరి 23 : మండల కేంద్రంలోని దుర్గామాత ఆలయ హుండీలోని కానుకలను మంగళవారం లెక్కించారు. స్థానిక సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, కుల పెద్దల సమక్షంలో లెక్కించగా రూ.70వేలు సమకూరాయి. భక్తులు సమర్పించిన కానుకల మొత్తాన్ని ఆలయ అభివృద్ధికి వెచ్చిస్తామని సర్పంచ్ మల్లారెడ్డి వివరించారు. ఆలయ అభివృద్ధికి మరింత ఖర్చయినా నిధులు సమకూరుస్తానని వెల్లడించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు కోడూరి మహాత్మాచారి, నాయకులు బోడకుంటి మల్లయ్య, తమ్మడి మహేందర్, దిడ్డిగ రమేశ్, కేశయ్య, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

KUDA PLOTS FOR SALE

★Hanumakonda సిటికి అతి దగ్గరలో తక్షణమే నిర్మాణం చేపట్టే KUDA Plots అమ్మబడును. వెంటనే సంప్ర: T. రవి, సెల్: 9533398666
NTW-5684

PLOTS FOR SALE
★అతి తక్కువ ధరలో ప్లాట్లు.. 121 చ.గజాల ప్లాటు రూ. 2,40,000/- యాదగిరి గుట్ట దగ్గర @ ఆలేరు (EMI కలదు) స్పాట్ రిజి||-100% వాస్తు, ఫెన్సింగ్, గేటు, సెక్యూరిటి కలదు. సెల్: 9030769178
NTW-323116

CHANGE OF NAME
I, Smt. VIJAYA LAXIMI W/o G. Bhadraiah (Old Name) my name changed as GOWRI SHETTY VIJAYA LAXMI (Updation Aadhar & DOB: 15-06-1953) W/o G. BHADRAIAH (New Name), R/o H.No. 2-9-137/1/4, Vikas Nagar, Hanamkonda, Hanumakonda District, T.S. and Solemnly Declare.

PLOT FOR SALE
★బీబీ నగర్ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA Open Plots తక్కువ ధరలో కలవు. RERA అప్రూవ్డ్ & Bank లోన్ 60% కలదు. సంప్ర: 6309771255
NT-320381

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అమలు

- అభివృద్ధి పనులపై ఆకస్మిక తనిఖీలు చేస్తా..
- పాలకుర్తి, కొడకండ్ల మండల సభల్లో ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

పాలకుర్తి మండల సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి

పాలకుర్తి రూరల్/ కొడకండ్ల, జనవరి 23: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేసి, అర్హులైన లబ్ధిదారులకు అందేలా కృషి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. మంగళవారం పాలకుర్తి మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ నల్లా నాగిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన యశస్వినీరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు చేపడుతానని చెప్పారు. విధుల్లో ఉద్యోగులు అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ పథకాల్లో లబ్ధిదారుల నుంచి అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే క్రిమినల్ కేసులు తప్పవన్నారు. ఇలాంటి సమస్యలు ఎదురైతే లబ్ధిదారులు నేరుగా తనకు ఫోన్ చేయాలని ఆమె సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలను అందజేస్తానన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను త్వరలోనే అమలు చేస్తుందన్నారు. సర్పంచుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని యశస్వినీరెడ్డి హామీ ఇచ్చారు. అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యతతో పని చేసి అభివృద్ధికి సహకరించాలన్నారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. విద్య, వైద్య రంగాల్లో పాలకుర్తిని ప్రథమ స్థానంలో నిలుపుతానన్నారు. అనంతరం ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వీరమనేని యాకాంతారావు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మాటూరి యాకయ్య ఆధ్వర్యంలో గత కేసీఆర్ ప్రభుత్వంలో మంజూరైన అభివృద్ధి పనులను కొనసాగించాలని కోరారు. పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. సమావేశంలో జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ మదార్, ఎంపీడీవో వనపర్తి అశోక్‌కుమార్, తహసీల్దార్ టీ వెంకటేశం, సూపరింటెండెంట్ పుష్పలత, ఎంపీవో రవికుమార్, వైద్యాధికారి దువ్వల లింగమూర్తి, పీఆర్ ఏఈ శ్రీనివాస్, ప్రశాంతి, ఎస్సై పద్మ, అనుముల లక్ష్మి, బీ నవీన పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేస్తా

గ్రామాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తానని ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి అన్నారు. కొడకండ్లలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ధరావత్ జ్యోతి అధ్యక్షతన మంగళవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. వివిధశాఖల పనితీరును తెలుసుకొని, అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజాప్రతినిధులు వివరించిన సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఎన్నికల హామీ ప్రకారం ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని యశస్వినీరెడ్డి వివరించారు. కార్యక్రమంలో టీఎస్ ఈజీసీ సభ్యుడు అందె యాకయ్య, తహసీల్దార్ అంజయ్య, ఎంపీడీవో నాగ శేషాద్రిసూరి, వైస్ఎంపీపీ వీరస్వామి, వివిధశాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి పూజలు

పాలకుర్తి, జనవరి 23 : మండల కేంద్రంలోని పాటిమీద కొలువుదీరిన ఆంజనేయ స్వామికి మంగళవారం భక్తులు పూజలు చేశారు. మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు స్వామివారిని అలంకరించి పూజలు, అభిషేకాలు కొనసాగించారు. పంచామృతాభిషేకం, చందనం, తమలపాకులతో పుష్పాలంకరణ చేశారు. అనంతరం అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు.

'వీధి కుక్కల బెడదను నివారించాలి'

బచ్చన్నపేట, జనవరి 23 : మండలంలోని పలు గ్రామాల్లో వీధి కుక్కల బెడదతో ప్రజలు ఆందోళన చెందుతున్నందున అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు. కొన్నె గ్రామంలో పిట్టల కేశవులుకు చెందిన లేగ దూడ కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి మృతి చెందింది. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ఎదుట కుక్కలు సంచరిస్తుండడంతో పాఠశాలకు వచ్చే పేరెంట్స్ భయాందోళనకు గురవుతున్నారు. దీనిపై ప్రజాప్రతినిధులు స్పందించి కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

బచ్చన్నపేట, జనవరి 23 : వరంగల్, నల్గొండ, ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి త్వరలో ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ విశాలాక్షి సూచించారు. మంగళవారం ఆమె విలేకరులో మాట్లాడారు. గతంలో ఓటరు జాబితాలో పేర్లున్నా మరోసారి ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు. ఇందుకు కోసం ఫారమ్ -18 పూర్తి చేయాలని కోరారు. ఈ అవకాశాన్ని ప్రతి గ్రాడ్యుయేట్ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సంపత్‌రెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం

సంపత్‌రెడ్డి కుటుంబాన్ని ఆదుకుంటాం

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

చిల్పూరు, జనవరి 23 : దివంగత జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గుండెపోటుతో ఇటీవల మృతి చెందిన పాగాల సంపత్‌రెడ్డి కుటుంబ సభ్యులను హనుమకొండలోని వారి నివాసంలో కడియం శ్రీహరి మంగళవారం కలిశారు. సంపత్‌రెడ్డి సతీమణి సుజాత రెడ్డి, కూతురు సంజనారెడ్డితో మాట్లాడి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ నాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటంలో పాగాల సంపత్‌రెడ్డి చురుగ్గా పాల్గొన్నారని గుర్తు చేశారు. గుండెపోటుతో సంపత్‌రెడ్డి మృతి చెందడం ప్రజలకు, బీఆర్ఎస్‌కు తీరని లోటని పేర్కొన్నారు. త్వరలోనే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను పాగాల సంపత్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి వారిని అన్ని విధాలా ఆదుకునేందుకు కృషి చేస్తామని శ్రీహరి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మా మిడాల లింగారెడ్డి, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ జనగామ యాదగిరి, పాగాల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే 'పల్లా' పరామర్శ

జనగామ చౌరస్తా, జనవరి 23 : జనగామ పట్టణం ధర్మకంచకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త సోమారపు ఉపేందర్ (32) గుండెపోటుతో మంగళవారం మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అంత్యక్రియల కోసం ఆర్థిక సాయం అందజేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు. పల్లా మాట్లాడుతూ మృతుడి కుటుంబాన్ని పార్టీ తరపున ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఊడ్గుల నర్సింహులు, జిల్లా నాయకులు ఏబేల్, నర్సిరెడ్డి, తిప్పారపు విజయ్, వార్డు అధ్యక్షుడు భరత్ పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికులకు సన్మానం

శివునిపల్లి గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానిస్తున్న ప్రముఖులు

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 23 : నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా మండలంలోని శివునిపల్లి గ్రామపంచాయతీ సిబ్బందిని మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తాత్కాలిక సర్పంచ్ బూర్ల విష్ణు అధ్యక్షతన నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘ సేవకుడు యంజాల ప్రభాకర్, ప్రముఖ రచయిత్రి నెల్లుట్ల రమాదేవి, తాత్కాలిక సర్పంచ్ బూర్ల విష్ణు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరయోధుడు, యువతరానికి స్ఫూర్తి, నవతరానికి మార్గదర్శి సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. వారు చూపిన మార్గంలో మనం పయనించాలని కోరారు. అనంతరం ఎడవెల్లి దయాకర్ సహకారంతో 30 మంది జీపీ సిబ్బందిని ఘనంగా సన్మానించి, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, వికాసతరంగిణి సభ్యుడు వీటి శ్రీనివాస్, హేమంత్‌రాజు, శరత్, గోరంతల యాదగిరి, రడపాక ప్రదీప్, శ్రీరాములు, సురేందర్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

యూటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

పాలకుర్తి, జనవరి 23: టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని మంగళవారం మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో హెచ్ఎం శోభారాణి ఆవిష్కరించారు. అనంతరం సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు హేమలతతో కలిసి ఆమె మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలపై సీఎం చొరవ చూపి పరిష్కరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్, మండల అధ్యక్షుడు వీరమల్ల బాబయ్య, ప్రధాన కార్యదర్శి చిదురాల రమేశ్, వెంకట్ ,సరస్వతి, విజయరాణి, సునీత, రమేశ్ పాల్గొన్నారు.

అంగడి, కొబ్బరికాయల టెండర్లకు రూ.21 లక్షలు

టెండర్ నిర్వహిస్తున్న ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న

చిల్పూరు, జనవరి 23 : మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయానికి అంగడి వేలం, కొబ్బరికాయల టెండర్ ద్వారా రూ.21.06లక్షలు ఆదాయం సమకూరిందని ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న తెలిపారు. ఆలయ ఆవరణలో మంగళవారం నిర్వహించిన కొబ్బరికాయల వేలంలో పాలకుర్తికి చెందిన జిట్టబోయిన కుమార్ రూ.14,01,000, అంగడికి రఘునాథపల్లి మండలం కంచనపల్లికి చెందిన ఇల్లందుల శ్రీను రూ.7,05,000 దక్కించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయశాఖ నల్గొండ జిల్లా అధికారి సుమతి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

పత్తి సాగులో ఆధునిక పద్ధతులు పాటించాలి

రఘునాథపల్లి, జనవరి 23 : పత్తి సాగులో రైతులు ఆధునిక పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించొచ్చని డీఏవో వినోద్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని నిడిగొండలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏరువాక కేంద్రం యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో ఏవోలు, ఏఈవోలకు వర్క్‌షాప్ నిర్వహించారు. వినోద్‌కుమార్ మాట్లాడుతూ పత్తిసాగులో నూతన మెళకువలను రైతులకు చేరవేయడంలో ఏఈవోలు ముఖ్యభూమిక పోషించాలని కోరారు. గులాబీ రంగు పురుగు నివారణపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వీరన్న, ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ ఓంప్రకాశ్, కే మమత పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 23 : చాగల్లుకు చెందిన మహంకాళి హరిప్రసాద్ (21) ఆర్థిక ఇబ్బందులతో సోమవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. బాధితుడిని వరంగల్‌లోని ఎంజీఎంలో చేర్పించగా చికిత్స పొందుతూ మంగళ వారం మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ పోగుల సారంగపాణి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. హరిప్రసాద్ మృతదేహంపై పూలమాల ఉంచి నివాళులర్పించారు. ఆయన వెంట ఉపసర్పంచ్ పొన్న రజితారాజేశ్, స్వాగత్‌యూత్ అధ్యక్షుడు కూన రాజు, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, కడియం యువసేన అధ్యక్షుడు అన్నెపు కుమార్, బీఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ అన్నెపు ఐలయ్య, యూత్ అధ్యక్షుడు పొన్న రాజేశ్, మధుసూదన్ పాల్గొన్నారు.

'అంబేద్కర్ చిత్రపటం ప్రదర్శించాలి'

జనగామ చౌరస్తా, జనవరి 23 : ఈ నెల 26న నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ప్రదర్శించాలని కరెన్సీపై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జేరుపోతుల పరశురామ్ కోరారు. ఈ మేరకు మంగళవారం అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌కు ఆయన వినతిపత్రం సమర్పించారు. అనంతరం పరశురామ్ మాట్లాడుతూ తమ విజ్ఞప్తికి అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ సానుకూలంగా స్పందించారని వివరించారు. కార్యక్రమంలో గట్టగల్ల సంజీవ, ప్రసాద్, ఇరుగు యాకన్న పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణకు సీపీఐ నాయకుల నివాళి

బచ్చన్నపేట, జనవరి 23 : సీపీఐ సీనియర్ నాయకుడు మల్లం లక్ష్మీనారాయణ ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడిన నాయకుడని, ఆయన మృతి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మంగళంపల్లి జనార్దన్ అన్నారు. లక్ష్మీనారాయణ నాలుగో వర్ధంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం తుదివరకూ పోరాటం చేసిన నేత లక్ష్మీనారాయణ అని కొనియాడారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి బంటు పాండు, నాయకులు ఉమెంతల వెంకట్‌రెడ్డి, బుట్రెడ్డి ప్రతాపరెడ్డి, రాపెల్లి శాంతయ్య, ఆంజనేయులు, జనార్దన్‌రెడ్డి, ఐలయ్య, టీ రమేశ్ పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్

కృష్ణారెడ్డిని సన్మానిస్తున్న అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్

జనగామ చౌరస్తా, జనవరి 23 : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్‌కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెళ్లి కృష్ణారెడ్డి పదవీ కాలం పూర్తయిన నేపథ్యంలో జిల్లా కేంద్రంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డిని ముఖ్యఅతిథిగా హాజరైన పింకేశ్‌కుమార్ ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ రెండేళ్ల క్రితం వరకు ఇలాంటి గ్రంథాలయాల్లో తాను ఒక పాఠకుడిగా అవసరమైన పేపర్లు, పుస్తకాలు చదువుకొని ఐఏఎస్‌కు ఎంపికైనట్లు గుర్తు చేసుకున్నారు. యువత గ్రంథాలయాలను ఉపయోగించుకొని ఉద్యోగ అవకాశాలు పొందాలని సూచించారు. ప్రతిరోజూ గ్రంథాలయాలకు వెళ్తే మంచి మిత్రులు కలుస్తారని ఆయన తెలిపారు. జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ హామీ ఇచ్చారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఆరేళ్ల తన పదవీ కాలంలో కృష్ణారెడ్డి గ్రంథాలయాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. కృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని గ్రంథాలయాల్లో పాఠకులకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడంతో పాటు వాటి బలోపేతానికి తన వంతు కృషి చేశానని వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బండ పద్మాయాదగిరిరెడ్డి, అడ్వకేట్స్ ఎల్లారెడ్డి, వజ్జులు, జరసం కన్వీనర్ పెట్లోజు సోమేశ్వరాచారి, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సుధీర్‌కుమార్, లైబ్రేరియన్ రాంచందర్‌నాయక్, కృష్ణ పాల్గొన్నారు.

రిపబ్లిక్ డే వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

- ఉత్తమ సేవలందిస్తున్న అధికారులు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు ఇవ్వాలి
- సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య

మాట్లాడుతున్న కలెక్టర్ శివలింగయ్య, చిత్రంలో డీసీపీ సీతారాం, అదనపు కలెక్టర్లు రోహిత్‌సింగ్, పింకేశ్ కుమార్

జనగామ చౌరస్తా, జనవరి 23 : ఈ నెల 26న నిర్వహించే గణతంత్ర వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య అన్నారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వెస్ట్‌జోన్ డీసీపీ పీ సీతారాం, అదనపు కలెక్టర్లు రోహిత్‌సింగ్, పింకేశ్ కుమార్‌తో కలిసి రిపబ్లిక్ డే వేడుకలపై అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివలింగయ్య మాట్లాడుతూ కలెక్టరేట్‌లో 'రిపబ్లిక్ డే'ను ఘనంగా నిర్వహించాలని తెలిపారు. వేడుకల్లో జాతీయ భావం ఉట్టిపడాలన్నారు. జాతీయ పతాకావిష్కరణలో జిల్లా అధికారులతోపాటు సంబంధితశాఖల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొనే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశించారు. రిపబ్లిక్ డే వేడుకల్లో భాగంగా వివిధ శాఖల తరపున స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాకు చెందిన ప్రముఖులతోపాటు అతిథులకు రిపబ్లిక్ డే ఆహ్వాన పత్రాలను అందజేయాలని శివలింగయ్య సూచించారు. ఉత్తమ సేవలందిస్తున్న అధికారులు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించే కార్యక్రమాన్ని రెవెన్యూశాఖ పర్యవేక్షించాలని ఆయన కోరారు. జిల్లా ప్ర